**(2201FOA15)**

THREE YEAR B.Com. (General) (Regular & Supplementary) & B.Com. (CA) (Regular) (CBCS) DEGREE EXAMINATION, MARCH/APRIL 2020

SECOND SEMESTER

**Part II – Commerce**

**FUNDAMENTALS OF ACCOUNTING – II**

*Time : 3 Hours* *Max. Marks : 75*

## SECTION – A

## సెక్షన్ – ఎ

Answer any FIVE of the following questions.

ఏవేని ఐదు ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

(Marks : 5 × 3 marks = 15 marks)

1. Causes of depreciation.
తరుగుదలకు గల కారణాలు.

2. What are the advantages of Annuity methods?
వార్షిక పద్ధతి ప్రక్రియ ప్రయోజనాలు తెలపండి.

3. What is a Capital Reserve? Give five examples.
పెట్టుబడి రిజర్వు అనగానేమి? ఐదు ఉదాహరణలు తెల్పండి.

4. What are the differences between Reserve and Provision?
రిజర్వులు, ఏర్పాట్ల మధ్య తేడాలు తెల్పండి.

5. Differentiate between Trade Bill and Accommodation Bill.
వర్తకపు బిల్లు మరియు సర్దుబాటు బిల్లు మధ్య తేడాలు ఏమి?

6. Define Bill of Exchange and explain its features.
వర్తకపు బిల్లును నిర్వచించి, దాని లక్షణాలు వివరింపుము.

7. Del Credere Commission.
డెల్ క్రెడరీ కమీషన్.

8. What is a proforma invoice?
ప్రొపార్మా ఇన్వాయిస్ అనగానేమి?

9. What are the difference between Joint Venture and Partnership?
ఉమ్మడి వ్యాపారము మరియు భాగస్వామ్యమునకు మధ్యగల తేడాలు ఏవి?

10. What is a Joint Venture? Name the methods keeping joint ventures.
ఉమ్మడి వ్యాపారం అనగానేమి? ఉమ్మడి వ్యాపార వ్యవహారాలు నమోదు జేయడానికి ఉపయోగించే పద్ధతులు పేర్కొనుము.

[P.T.O]

Scanned by CamScanner

## SECTION – B

## సెక్షన్ – బి

Answer any FIVE of the following questions.

ఏవేని ఐదు ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

(Marks : 5 × 12 marks = 60 marks)

11. Mr. Srinivas purchased a cold storage plant on 01.01.2008 for Rs.21,000 and spent Rs.1,000 for its erection. The asset is expected to life 4 years about which its scrap value is estimated to be Rs.2,000. Find the amount of depreciation to be charged every year and show that the plant account would appear for 4 years. Assume that the plant sold out for Rs.17,000 on 31.12.2011.

Mr. శ్రీనివాస్ 01.01.2008 నాడు ఒక శీతల స్టోరేజ్ ప్లాంటును రూ.21,000లకు కొని దాని స్థాపనకు గాను రూ.1,000 ఖర్చు చేసినాడు. ఆ ప్లాంటు 4 సం॥ పనిచేస్తుంది. ఆ తర్వాత దాని అవశేషపు విలువ రూ. 2,000 అని అంచనా వేయడమైనది. ప్రతి సం॥ ఎంత తరుగుదల అవసరమో లెక్కించి ఆ ఆస్తిని 31.12.2011 నాడు రూ.1,700 లకు అమ్మినట్లుగా భావిస్తూ ఆస్థి ఖాతాను 4 సం॥ చూపండి.

12. A machine was purchased on 01.01.2010 to 1,00,000. It is expected life is 10 years and scarp value is Rs.20,000. Depreciation is calculation on straight line method. Show that the machine account for 4 years. Assuming accounting year is closed on December 31, every year.

01.01.2010 నాడు రూ.1,00,000 లకు ఒక యంత్రాన్ని కొనుగోలు చేయడమైనది. దాని అంచనా వేసిన జీవిత కాలం 10 సం॥ అవశేషపు విలువ రూ.20,000. తరుగుదలను స్థిర వాయిదాల పద్ధతి ప్రకారం ఏర్పాటు చేస్తూ, ఖాతా పుస్తకాలు డిసెంబరు 31తో ముగిస్తారని భావిస్తూ యంత్రం ఖాతాను మొదటి 4 సం॥ చూపండి.

13. The following information calculate bad debt fund in Profit and Loss account on 01.01.2015. Bad debt fund Rs.1,500 this year bad debts of Rs.400 additional Rs.1,000. Bad debts closed after remaining debtors (Rs.1,00,000) 5% Bad debt fund create them.

క్రింద ఇచ్చిన వివరాల నుండి లాభ నష్టాల ఖాతాలో చూపవలసిన రాని బాకీల నిధి మొత్తాన్ని లెక్కించండి. 01.01.2015 న రాని భాకీల నిధి రూ.1,500. ఈ సంవత్సరంలో రాని బాకీలు రూ.400. అదనంగా రూ.1,000 రాని బాకీలు రద్దు చేసి మిగిలిన ఋణగ్రస్తులపై (రూ.1,00,000) 5% రాని బాకీల నిధిని ఏర్పాటు ఉండేటట్లు చూడండి.

14. A factory created a repairs and renewal provision Rs.50,000 every year from Profit and Loss account. The actual expenses incurred for repairs and renewals in 2015 Rs.9,000. In 2016 Rs.25,600 and 2017 Rs.46,400 and in 2018 Rs.77,000. The books are closed on 31st December every year. Show the provision for repairs and renewals account for the year from 2015 to 2018.

ఒక ఫ్యాక్టరీ రిపేర్లు నవనీకరణను ఏర్పాటు నిమిత్తం లాభ నష్టాల ఖాతా నుండి ప్రతి సం॥ రూ.50,000 తీస్తారు. 2015 వ సంవత్సరంలో వాస్తవంగా అయిన రిపేర్లు, నవనీకరణలు రూ.9,000. 2016 సం॥లో రూ.25,600; 2017లో రూ.46,400 మరియు 2018లో 77,000 రూ॥ చెల్లించబడ్డాయి. సంస్థ ఖాతా పుస్తకాలు 31.12.2015 న ముగిస్తారు. 2015-2018 సంవత్సరాలుకు రిపేర్లు, నవనీకరణ ఏర్పాటు ఖాతా చూపండి.



Scanned by CamScanner

15. On 01.01.2016 Indu sold goods to Rajanna for Rs.3,000 on credit on the same day Rajanna accepted 3 months and drawn by Indu on the due data Rajanna expressed his inability to meet the bill. On the following situation draft the entries in the books of drawer. If the bill is endorsed to Rajanna for Rs.2,900. If bill retained upto the due date.

01.01.2016న ఇందు రూ.3,000 విలువగల సరకును రాజన్నకు అరువు పై అమ్మెను. అదే రోజున ఇందుచే వ్రాయబడిన 3 నెలల బిల్లును రాజన్న అంగీకరించెను. గడువు తేదీన రాజన్న బిల్లు మొత్తం చెల్లించ లేక పోయెను. ఈ క్రింది సందర్భాలలో బిల్లు కర్త పుస్తకాలలో చిట్టా పద్దులు వ్రాయండి. రూ.2,900 బిల్లును రాజన్న ఎండార్స్ చేసినప్పుడు బిల్లును గడువు తేది వరకు తన వద్ద ఉంచుకొన్నప్పుడు.

16. Amar for mutual accommodation of himself and Arul drawn up on a bill at 3 months for Rs.800 on 1.1.2017. This bill is discounted by Amar at 5% and 50% of the proceeds are remitted to Anil. Anil at the same time drawn a bill at 3 months on Amar for Rs.400. After receiving the acceptance the bill is discounted with his bank at 6% remitted half of the proceeds to Amar. Amar met his bill. Anil becomes bankrupt on 31.2.2017 and 25% is realised on 15th April. Write journal entries in the books of Amar.

పరస్పర సర్దుబాటు కోసం అమర్, అనిల్ పై 1.1.2017న రూ.800 3 నెలల బిల్లు వ్రాసెను. అమర్ ఆ బిల్లును 5% డిస్కౌంట్ చేసి అందులో 50% అనిల్‌కు పంపినాడు. అదే తేదిన అనిల్ రూ.400లకు అమర్ పై 3 నెలల బిల్లు వ్రాసి అంగీకారం పొందిన తర్వాత దానిని తన బ్యాంకు వద్ద 6% డిస్కౌంట్ చేసి అందులో సగభాగాన్ని అమర్‌కు పంపినాడు. గడువు తేదిన అమర్ ఆ బిల్లును ఆదరించాడు. 31.2.2017న అనిల్ దివాలా తీసినందున అతని నుంచి 25% మొత్తాన్ని మాత్రమే ఏప్రిల్ 15న పొందినాడు. అమర్ పుస్తకాలలో అవసరమైన చిట్టా పద్దులు వ్రాయండి.

17. 1000 cases of goods were consigned at a cost of Rs.150 each. The consignor paid Rs.500 towards insurance and fright Rs. 1,000. The consignee paid to Rs.2,000 for excise duty and Rs.300 for carriage. Rs.1,800 for salaries. His commission is Rs.2,500. By the closing date only 800 cases have been sold. Calculate the value of unsold stock and show the consignment account.

1000 కేసులను, కేసు 1కి 150 రూ॥ చొ॥న కన్‌సైన్‌మెంటుపై పంపడం జరిగింది. కన్‌సైనార్ భీమా కొరకు రూ.500, ఫ్రైట్ కొరకు రూ.1,000 చెల్లించాడు. కన్‌సైనీ దిగుమతి సుంకం రూ.2,000 రవాణా రూ.300, జీతాల కొరకు రూ.1,800 చెల్లించాడు. అతని కమీషన్ రూ.2,500 సంవత్సరం చివర 800 కేసులు అమ్మడం జరిగింది ముగింపుసరుకు లెక్కిస్తూ కన్‌సైన్‌మెంట్ ఖాతా తయారు చేయండి.

18. Atlas Cycles Ltd., of Mumbai consigned 200 cycles to Rakesh of Hyderabad the cost of each cycle was Rs.900, but the Invoice price was Rs.1,000 each the consignor paid Rs. 8,000 for fright and insurance. Rakesh sent a cheque for Rs.50,000 towards advance. Rakesh paid Rs.5,000 for godown rent. He sold all the cycles at Rs.1,200 each. He is deducted to 5% commission and 2% del credere commission. Rakesh remitted the balance amount of Atlas cycles. Give the consignment account and consignee account on the books of Atlas Cycles Ltd.

ముంబైలోని అట్లాస్ సైకిల్స్ లి॥ వారు 200 సైకిళ్ళను హైదరాబాద్‌లోని రమేష్‌కు కన్‌సైన్‌మెంట్ పై పంపినారు. ఒక్కొక్క సైకిలు ధర రూ.900 ఇన్వాయిస్ ధర రూ.1,000 కన్‌సైనార్ రవాణా, భీమాకు రూ.8,000 చెల్లించారు. రాకేష్ బయానాగా రూ.50,000లకు చెక్కు పంపినారు. రాకేష్ చెల్లించిన ఖర్చులు గిడ్డంగి అద్దె రూ.5,000 కన్‌సైనీ సైకిల్ ఒక్కొక్కటి రూ.1,200 చొప్పున అమ్మి అతని కమీషన్ 5% డెల్‌క్రెడరీ కమీషన్ 2% తగ్గించుకొని మిగతా సొమ్మును కన్‌సైనార్‌కు పంపినాడు. అట్లాస్ సైకిల్స్ లి॥ పుస్తకాలలో కన్‌సైన్‌మెంట్ ఖాతా కన్‌సైనీ ఖాతా తయారు చేయండి.



Scanned by CamScanner

19. Ram Mohan and Rahim were partners in Joint venture each contributing Rs.5,000. Ram purchased goods for Rs.13,000 and also supplied goods to the value of Rs.1,000 from his stock. Rahim also supplied goods to the value of Rs. 1,500 from his stock and his expenses in connection with the supplying of goods on account at the joint venture accounted to Rs.50. Ram paid Rs.250 for expenses in connection with the joint venture. Ram sold goods on behalf of the joint venture and realized Rs.20,800. Ram was entitled to a commission 5% on sales. Unsold goods accounting to Rs.500 were taken Mohan. Ram settled account at Mohan and Rahim by bank draft. Prepare Journal Entries in the books of Rams.

రామ్, మోహన్ మరియు రహీమ్ ఉమ్మడి వ్యాపారస్తులు, వీరు ఒక్కొక్కరు రూ.5,000 సమకూర్చినారు. రామ్ రూ.13,000 సరుకుకొని తన సరుకు నుంచి కూడా రూ.1,000 ఉమ్మడి వ్యాపారానికి ఇచ్చాడు. రహీమ్ కూడా తన సరుకు నుంచి రూ.1,500 ఇచ్చి దాని ఖర్చుకు రూ.50 చెల్లించినాడు. రామ్ రూ.250 ఉమ్మడి వ్యాపారానికి చెల్లించినాడు. రామ్ ఉమ్మడి వ్యాపార సరుకును రూ.20,800 అమ్మి 5% కమీషన్ పొందినాడు. మోహన్ ముగింపు సరుకును రూ.500 తీసుకొన్నాడు. రామ్, మోహన్ మరియు రహీమ్‌కు అక్కౌంట్స్ పంపుతూ బ్యాంకు డ్రాఫ్టు పంపినాడు. రామ్ పుస్తకాలలో అవసరమైన చిట్టా పద్దులు వ్రాయండి.

20. Ahmadabad at A and B at Bangalore enter into a joint venture to consign 100 bales to C at Calcutta to be sold on other account. They agree to share profits or losses equality. A sent 50 bales valued at Rs.60,000 pay fright and expenses Rs.1,200 B sent 50 bales at Rs.55,000 and pays expenses for Rs.900. All bales reached Calcutta with in time. However 5 bales were found to have been tampered. With during the transport recovered Rs.3,000 from the Insurance company. C sold remaining bales or Rs.1,35,000 he charged 3% as sales commission and deducted Rs.1,500 towards expenses have remitted the balance amount to A by D.D. by SBI. Payable at Ahmedabad A settled the account by B by Bank draft. Joint venture account in the books of A and B.

అహమ్మదాబాద్‌లో ఉన్న A బెంగళూరులో ఉన్న B కలసి ఉమ్మడి వ్యాపారానికి నుండి కన్‌సైన్ 100 బేళ్ళు నిర్ణయించుకొని కలకత్తాలో ఉన్న C కి సరుకు పంపడానికి నిర్ణయిమైనది. A మరియు B సమాన భాగస్థులు A 50 బేళ్ళు విలువ రూ.60,000, B 50 బేళ్ళు విలువ రూ.55,000 సరుకు పంపి A చెల్లించిన ఖర్చు రూ.1,200. B చెల్లించిన ఖర్చు రూ.900 ఇరువురి సరుకు సకాలంలో కలకత్తా వచ్చినది. అందులో 5 బేళ్ళ పాడైపోయినవి. ఇన్సురెన్స్ కంపెనీ నుంచి రూ.3,000 వచ్చినది. మిగతా సరుకు అంతా C రూ.1,35,000లకు అమ్మి 3% కమీషన్ తీసుకొని రూ.1,500 ఖర్చులు తగ్గించుకొని మిగిలిన మొత్తాన్ని 'A' కి అహమ్మదాబాద్ చెల్లించేట్లు D.D. పంపెను. A కూడా B ఖాతాను పరిష్కరించెను. A మరియు B పుస్తకాలలో ఉమ్మడి వ్యాపార ఖాతా తయారు చేయండి.

---



Scanned by CamScanner